# Media Coverage Report

## PRU Visakhapatnam

## Ministry of Defence

**24 Feb 24**

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Hans India | |
| **Date** | 24 Feb 24 | **Language**: English |

# Sea phase of 'MILAN 2024' commence today

RANI DEVALLA
VISAKHAPATNAM

The sea phase of the ongoing 'MILAN 2024' biennial multilateral exercise will commence from Saturday.

About 15 ships and one aircraft from friendly foreign nations are participating along with the Indian naval ships, submarines and a fleet of aircraft in the sea phase.

For the first time, both the Indian aircraft carriers INS Vikramaditya and INS Vikrant are participating in the 12th edition of MILAN.

The participating units will undertake complex and advanced exercises to consolidate interoperability and enhance mutual understanding to operate as a combined task force at sea.

As part of the sea phase, the participating navies will be exercising in all the domains of maritime warfare such as surface, sub-surface and air.

Meanwhile, the two-day-long international maritime seminar concluded on Friday. Chaired by Vice Admiral G Ashok Kumar (Retd) and Vice Admiral Biswajit Dasgupta (Retd), the sessions focused on presentation of papers covering topics such as collaborative approach to implement maritime laws and resolve disputes, collaborative capacity building and resource sharing for maritime excellence, blue economy, etc.,

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | The Hindu | |
| **Date** | 24 Feb 24 | **Language**: English |

# MILAN sea phase to begin in Vizag today

**The Hindu Bureau**
VISAKHAPATNAM

The four-day sea phase of ongoing MILAN 2024 will commence on February 24.

Fifteen ships and one aircraft from friendly foreign countries are participating with Indian naval ships, submarines and aircraft in the sea phase. Both Indian aircraft carriers Vikramaditya and Vikrant are joining the naval might.

The participating navies will be exercising in all domains of maritime warfare namely surface, sub-surface and air.

They will also undertake complex and advanced exercises to consolidate interoperability and enhance mutual understanding to operate as a combined task force at sea.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Deccan Chronicle | |
| **Date** | 24 Feb 24 | **Language**: English |

# SEA PHASE OF MILAN 24 BEGINS TODAY

**K.M.P. PATNAIK | DC**
VISAKHAPATNAM, FEB. 23

Warships from India and foreign waters sailed into the Bay of Bengal for the sea phase of Milan-24 starting Saturday and concluding on February 27.

The Eastern Naval Command said 15 ships and one aircraft from friendly foreign countries are participating in the sea phase along with Indian Naval ships, submarines and aircraft. Indian aircraft carriers Vikramaditya and Vikrant are also participating in this edition of Milan.

As part of the sea phase, the participating navies will be exercising in all domains of maritime warfare which include surface, sub-surface and air. The participating units will undertake complex and advanced exercises to consolidate interoperability and enhance mutual understanding, to enable these to operate as a combined task force at sea.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | The New Indian Express | |
| **Date** | 24 Feb 24 | **Language**: English |

# MILAN 2024 4-day sea phase to begin today

**EXPRESSS NEWS SERVICE**
@ Visakhapatnam

THE Sea Phase of the ongoing MILAN 2024 will be conducted from February 24 to 27. As many as 15 ships and one aircraft from friendly foreign countries are participating along with Indian Naval ships, including aircraft carriers INS Vikramaditya and INS Vikrant.

As part of the sea phase, the participating navies will be exercising in all domains of maritime warfare namely surface, sub-surface and air. The units will undertake complex and advanced exercises to consolidate interoperability and enhance mutual understanding.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Eenadu | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

## నేటి నుంచి
# 'సీ-ఫేజ్' విన్యాసాలు



సాగర జలాల్లో దూసుకెళ్తున్న నౌకలు

సింధియా, న్యూస్‌టుడే : 'మిలాన్-2024' అంతర్జాతీయ బహుళపక్ష నౌకాదళాల విన్యాసాల్లో భాగంగా ఈనెల 24 నుంచి 'సీ-ఫేజ్' విన్యాసాలు ప్రారంభమవుతాయని శుక్రవారం నేవీ వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 19 నుంచి విశాఖపట్నం కేంద్రంగా విన్యాసాలు కొనసాగుతున్నాయి.

- రెండో విడతలో వివిధ దేశాల యుద్ధనౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సైనిక బృందాలు విన్యాసాల్లో పాల్గొంటాయని తెలిపాయి. ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య, ఐఎన్‌ఎస్ విక్రాంత్ నౌకలు విన్యాసాల్లో భాగస్వామ్యమవుతున్నట్లు తెలిపాయి.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Prajasakthi | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# ముగిసిన హార్బర్ ఫేజ్ మిలాన్ విన్యాసం

**ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)**

విశాఖపట్నంలో ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమైన మిలాన్ 2024 సి ఫేజ్ విన్యాసం శుక్రవారం ముగిసింది. ఈ వ్యాయామంలో భాగంగా భాగస్వామ్య దేశాల ప్రతినిధులతో భద్రత, ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించి ఇంటర్నేషనల్ మారిటైం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో యూనివర్సిటీ ఆఫ్ కోపెన్‌హాగన్ చెందిన ప్రతినిధి డాక్టర్ క్రిస్టియన్ బ్యూగర్, డిప్యూటీ కమాండర్ యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ ఫ్లీట్ -వైస్ అడ్మిరల్ బ్లేక్ కన్వర్స్, కమాండర్ ఇన్ చీఫ్ ఆఫ్ జపాన్ మారిటైమ్ సెల్ఫ్-డిఫెన్స్ ఫ్లీట్ నుంచి వైస్ అడ్మిరల్ సైటో అకిరా, ఫ్రెంచ్ దళాల జాయింట్ కమాండర్ వైస్ అడ్మిరల్ ఇమ్మాన్యుయేల్ స్లార్స్ పాల్గొని తమదేశాల నావికాదళ అభివృద్ధి కార్యక్రమాల అనుభవాలను, భవిష్యత్తు కార్యాచరణను పంచుకున్నారు. శుక్రవారం నాటి సెమినార్‌తో మిలాన్ హార్బర్ పేజ్ ముగిసింది. ఈ వ్యాయామంలో ప్రపంచవ్యాప్తంగా 58 దేశాల ప్రతినిధులు, నావికాదళ సిబ్బంది పాల్గొన్నారు.

**నేటి నుండి మిలన్ 2024 సముద్ర దశ విన్యాసం**

శనివారం నుంచి ఈ నెల 27 వరకు సముద్ర దశ విన్యాసం జరగనుంది. ఇందులో భారత నౌకాదళ నౌకలు, జలాంతర్గాములు విమానాలు, విదేశాలకు చెందిన 15 నౌకలు ఒక విమానం పాల్గొంటాయి. భారత విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లు భారతదేశం తరపున పాల్గొననున్నాయి. సీ ఫేజ్‌లో భాగంగా భాగస్వామ్య నావికాదళాలు సముద్ర యుద్ధంలో ఉపరితలం, ఉప-ఉపరితలం గాలి వంటి అన్ని డొమైన్‌లలో కసరత్తు చేస్తాయి. భాగస్వామ్య యూనిట్ల ఇంటర్ ఆపరేబిలిటీని ఏకీకృతం చేయడానికి, సముద్రంలో సంయుక్త టాస్క్ ఫోర్సుగా పనిచేయడానికి పరస్పర అవగాహనను పెంపొందించడానికి అధునాతన విన్యాసాలను చేపడతాయని తెలిపారు.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Sakshi | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# నేటి నుంచి మిలాన్ సీ ఫేజ్ విన్యాసాలు

సాక్షి, విశాఖపట్నం: తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం విశాఖ వేదికగా జరుగుతున్న మిలాన్-2024లో హార్బర్ ఫేజ్ విన్యాసాలు ముగిశాయి. శనివారం నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ విన్యాసాలు జరగనున్నాయి. సముద్ర దశ విన్యాసాల్లో భారత నౌకాదళ నౌకలు, జలాంతర్గాములతో పాటు రష్యా, యూఎస్, ఆస్ట్రేలియా, మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్ తదితర స్నేహపూర్వక దేశాలకు చెందిన 15 యుద్ధ నౌకలు, ఒక ఎయిర్‌క్రాఫ్ట్ ఈ విన్యాసాల్లో పాలుపంచుకోనున్నాయి. సీ ఫేజ్ విన్యాసాల్లో భారత నౌకాదళానికి చెందిన ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Deccan Chronicle | |
| **Date** | 24 Feb 24 | **Language**: English |

# Experts for protection of maritime infra

The two-day international maritime seminar concluded on Friday with senior officers and luminaries from partner nations presenting papers on aspects of maritime security, infrastructure and information.

Dr Christian Bueger from University of Copenhagen spoke on linking maritime security and the blue economy and naval cooperation in critical maritime infrastructure protection.

● **Vice Admiral Blake Converse lectured on the cooperative regional solutions to a rules-based order, while Vice Admiral Saito Akira spoke on the importance of cooperation in modern maritime security.**

Vice Admiral Blake Converse, deputy commander of the US Pacific Fleet, lectured on the cooperative regional solutions to a rules-based order, while Vice Admiral Saito Akira, Commander in Chief of Japan Maritime Self-Defense Fleet spoke on the importance of cooperation in modern maritime security.

Vice Admiral Emmanuel Slaars, joint commander of the French forces in the Indian Ocean region, dealt with maritime information sharing as a step towards collective awareness and ability to act together at sea.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Eenadu | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# తీరప్రాంత భద్రతకు అత్యంత ప్రాధాన్యం

**సింధియా, న్యూస్‌టుడే** : భారత నౌకాదళం ఆధ్వర్యంలో కొనసాగుతున్న మిలాన్-2024లో భాగంగా తూర్పు నౌకాదళం పరిధిలో హార్బర్ ఫేజ్ విన్యాసాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ సమీక్షలో వివిధ దేశాల నౌకాదళాల అధిపతులు, ఇతర ప్రతినిధులు పాల్గొని.. తమ అభిప్రాయాలు వెల్లడించారు.



● ఫ్రెంచ్ జాయింట్ కమాండర్, **వైస్‌అడ్మిరల్ ఇమ్మాన్యుయేల్** మాట్లాడుతూ... మారిటైం సమాచారాన్ని భాగస్వామ్య దేశాలకు ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవలంబిస్తే మెరుగైన ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఈ మేరకు ఆయా దేశాలు అవగాహనతో కూడిన స్థిర నిర్ణయాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.



● కొపెన్‌హగ్ యూనివర్శిటీ నుంచి హాజరైన **డాక్టర్ క్రిస్టియన్ బ్యుగేర్** మాట్లాడుతూ... అంతర్జాతీయ మారిటైం భద్రత అనేది వాణిజ్య, ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉంటోందని, ఈ అంశాలపై ఆయా దేశాల మధ్య పరస్పర సహకారం ఉండాలన్నారు.



● జపాన్ మారిటైం ఎస్‌డీఎఫ్, **వైస్‌అడ్మిరల్ సెయితో అకీరా** మాట్లాడుతూ... ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భద్రతకు అన్ని దేశాలు కార్యాచరణ రూపొందించి.. అమలు చేయాలన్నారు.



● అమెరికా పసిఫిక్ ఫ్లీట్ **డిప్యూటీ కమాండర్ బ్లాక్‌క న్వైర్స్** మాట్లాడుతూ.. అంతర్జాతీయ మారిటైం నిబంధనలు, నియమాల అమలుతో వివిధ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలన్నారు.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Andhra Jyothi | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# సముద్ర భద్రతపై సదస్సు.. కీలక సూచనలు

- **మిలాన్‌లో భాగంగా సముద్రిక ఆడిటోరియంలో నిర్వహణ**
- **నేటి నుంచి 27 వరకు సీ ఫేజ్ విన్యాసాలు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి):** మిలాన్-2024లో భాగంగా సముద్రిక ఆడిటోరియంలో శుక్రవారం అంతర్జాతీయ మారిటైమ్ సెమినార్ నిర్వహించారు. ఇండియన్ నేవీతోపాటు మిలాన్‌లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాల నేవీ అధికారులు సముద్ర భద్రతకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సముద్ర భద్రత ప్రాధాన్యతను వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ కోపెన్‌హగన్‌కు చెందిన డాక్టర్ క్రిస్టియన్ బ్యూగర్ మాట్లాడుతూ సముద్ర భద్రతకు సంబంధించి, ఇబ్బందికర పరిస్థితులున్న ప్రాంతాల్లో పరస్పర సహకారాన్ని అందించుకోవాల్సిన అవసరముందన్నారు. యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ ఫ్లీట్ డిప్యూటీ కమాండర్ వైస్ అడ్మిరల్ బ్లేక్ కన్వర్స్ మాట్లాడుతూ సముద్రంలోని మౌలిక వసతుల రక్షణకు నావికాదళ సహకారం అవసర మన్నారు. జపాన్ కమాండర్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సెయిటో అకిరా మాట్లాడుతూ ఆధునిక సముద్ర భద్రతలో దేశాల మధ్య సామరస్యపూర్వక వాతావరణం కీలకమన్నారు. ఫ్రెంచ్ ఫోర్సెస్ జాయింట్ కమాండర్ వైస్ అడ్మిరల్ ఇమ్మానుయేల్ స్లార్స్ మాట్లాడుతూ సముద్ర సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం మంచిదన్నారు.



మాట్లాడుతున్న వైస్ అడ్మిరల్ సెయిటో అకిరా

**నేటి నుంచి సీ ఫేజ్ విన్యాసాలు**

మిలాన్-2024లో భాగంగా ఈ నెల 19 నుంచి 23 వరకు హార్బర్ ఫేజ్ విన్యాసాలు, సదస్సులు నిర్వహించారు. ఈ నెల 24 నుంచి 27 వరకు సీ ఫేజ్ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఇందులో భారత నౌకదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు, విమానాలు పాల్గొనున్నాయి. మిలాన్‌లో పాల్గొంటున్న 15 దేశాల నౌకలు, యుద్ధ విమానాలు భాగం కానున్నాయి. భారత నేవీకి చెందిన విమాన వాహక నౌకలు విక్రమాదిత్య, విక్రాంత్‌లు పాల్గొంటాయి.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Andhra Prabha | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# నేటి నుంచి సముద్ర దశ విన్యాసాలు

- రెండో రోజు మారిటైమ్ సదస్సు నిర్వహణ
- పలు కీలక అంశాలపై ఆయా దేశాలతో చర్చ



విశాఖపట్నం, ఫిబ్రవరి23 (ప్రభ న్యూస్): విశాఖ వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిలాన్-24 వేడుకల్లో భాగంగా ఈ నెల 24 నుంచి సముద్ర దశ విన్యాసాలు ప్రారంభం కానున్నట్లు నేవీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే మిలాన్-24లో హర్బర్ దశ, సిటీపరేడ్ కార్యక్రమాలను అత్యంత విశేషంగా నిర్వహించారు.ఈ సముద్ర దశ విన్యాసాలు ఈ నెల 24 నుంచి 27వరకూ జరుగుతాయి. సముద్ర దశలో భారత నౌకాదళ నౌకలు, జలాంతర్గాములు, విమానాలతో స్నేహపూర్వక విదేశాల నుంచి వచ్చిన 15 నౌకలు, ఒక విమానం విన్యాసాల్లో పాల్గొంటున్నాయి.భారత విమాన వాహన నౌకలు విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లు కూడా మిలాన్ ఎడిషన్‌లో భాగస్వాములైయ్యాయి. సీఫేజ్‌లో భాగంగా నావికాదళాలు సముద్ర యుద్ధంలో ఉపరితలం, అన్ని డొమైన్‌లలో కసరత్తు చేస్తాయి.భాగస్వామ్య యూనిట్లు ఇంటర్ ఆపరేబిలిటీని ఏకీకృతం చేయడానికి, సముద్రంలో సంయుక్త టాస్క్‌ఫోర్స్‌గా పనిచేయడానికి అవగాహనను పెంపొందించడానికి సంక్లిష్టమైన, అధునాతన వ్యాయామాలు చేపడతాయని నేవీ అధికారులు పేర్కొంటున్నారు.

## మారిటైమ్ సదస్సులో కీలక చర్చలు

మిలాన్-24లో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మారిటైమ్ సదస్సులో శుక్రవారం రెండో రోజు భాగస్వామ్య దేశాలకు చెందిన ప్రతినిధులు, సీనియర్ అధికారులు సముద్ర భద్రత, సమాచారం, తదితర అంశాలపై చర్చించారు. జపాన్ మారిటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్లీట్ కమాండ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సైటో అకిరా ఆధునిక సముద్ర భద్రత సహకారం అనే అంశంపై,రూల్ బేస్ట్ ఆర్డర్‌కు కో-ఆపరేటివ్ రీజనల్ సొల్యూషన్స్,మారిటైమ్ సెక్యూరిటీ అండ్ ది బ్లూ ఎకానమీ, క్రిటికల్ మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్‌లో నావల్ కోపరేషన్ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నౌకదళానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, నేవీ సిబ్బంది పాల్గొన్నారు.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Eenadu | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

## చిరుధాన్యాలతో మిలాన్ లోగో

ఎం.వి.పి.కాలనీ, ఏయూ ప్రాంగణం న్యూస్‌టుడే : నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్‌కుమార్ చిరుధాన్యాలతో మిలాన్ లోగోను రూపొందించారు. నగరంలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మిలాన్-24ను పురస్కరించుకుని ఆయన వివిధ రకాల చిరుధాన్యాలతో లోగోను తీర్చిదిద్దారు. చిరుధాన్యాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటంలో భాగంగా మిలాన్ లోగోను గత వారం రోజులుగా శ్రమించి తీర్చిదిద్దారు.




మిలాన్ లోగోతో మోకా విజయ్‌కుమార్

Painter Moka Vijaykumar from Visakhapatnam designed the Milan logo with millets. He designed the logo with different types of millets to celebrate Milan-24 which is being held prestigiously in the city.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Sakshi | |
| **Date** | 24 Feb 24 | **Language**: Telugu |

# చిరు ధాన్యాలతో మిలాన్ లోగో




**మిలాన్ లోగోతో విజయ్‌కుమార్**

ఏయూక్యాంపస్: నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్‌కుమార్ చిరుధాన్యాలను ఉపయోగించి.. మిలాన్ లోగోను తీర్చిదిద్దారు. దాదాపు వారం రోజుల పాటు శ్రమించి.. అరికలు, సామలు, కొర్రలు వంటివి ఉపయోగించి ఈ లోగోను రూపొందించారు. ప్రజల్లో చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా.. సందర్భానుసారంగా ఇటువంటి చిత్రాలను తీర్చిదిద్దుతున్నట్లు విజయ్‌కుమార్ చెప్పారు.